అనుదినం జనపక్షం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
మంగళవారం 20 జూన్ 2023

ఆర్జీయూకేటీ యూనివర్సిటీ ప్రవేశాల గడువు పొడిగింపు

- 22 వరకు దరఖాస్తుకు అవకాశం
- జులై 3న జాబితా విడుదల, 7న సర్టిఫికెట్ కౌన్సెలింగ్

నవతెలంగాణ-బాసర

బాసర ఆర్జీయూకేటీ యూనివర్సిటీ ప్రవేశాల గడువును పొడిగిస్తున్నట్లు యూనివర్సిటీ డైరెక్టర్ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రవేశ దరఖాస్తు గడువు సోమవారంతో ముగిసిందని, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర వెంకటరమణ ఆదేశాల మేరకు ప్రవేశ దరఖాస్తును ఈ నెల 22 వరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక కేటగిరీలైన పీహెచ్, స్పోర్ట్స్, క్యాప్ కోట తదితరులు స్వయంగా దరఖాస్తులను ఈ నెల 27 వరకు పంపవచ్చని వివరించారు. సీటు పొందిన విద్యార్థుల జాబితాను జులై 3న విడుదల చేస్తామని, 7న కౌన్సెలింగ్ నిర్వహిస్తామని డైరెక్టర్ తెలిపారు.

సీటు సాధించిన విద్యార్థులకు ప్రవేశ పత్రాలు అందజేత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



కార్పొరేట్ కళాశాలల్లో సీటు సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయంలో ప్రవేశపత్రాలను జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సునీత కుమారి సోమవారం అందజేశారు. ఎస్సీ(11) బీసీ (01) ఎస్టీ (19) మంది విద్యార్థులకు ప్రవేశపత్రాలు అందజేశామన్నారు. వీరికి రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ విద్యతోపాటు ఎంసెట్ శిక్షణ ఉచిత భోజన వసతి సదుపాయాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రాజలింగు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-నిర్మల్

అనుమతి లేకుండా అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, అలాగే యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అరవింద్, ఉపాధ్యక్షులు నవీన్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌లో అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా అడ్మిషన్ చేస్తున్న ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకొని యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. జిల్లాలో ఏలాంటి ప్రభుత్వం అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా పాఠశాలలు పెడుతూ అడ్మిషన్ చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలోనే పాఠ్యపుస్తకాలు, ఇతర సామాగ్రిని అమ్ముతూ విద్యాలయాలను వ్యాపారమయం చేస్తున్నారని తెలిపారు. విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, వెంటనే ప్రతి మండలానికి ఒక రెగ్యులర్ ఎంఈఓను నియమించాలన్నారు.

అర్జీలను నిబంధనల మేరకు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజావాణి అర్జీలను నిబంధనల మేరకు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని శిక్షణ సహాయ కలెక్టర్ పి.శ్రీజ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణిలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలపై అర్జీలను ఆమె స్వీకరించారు. భూసంబంధ సమస్యలు, ఫించన్, ఉపాధి కల్పన, రెండుపడక గదుల ఇళ్లు తదితర సమస్యలపై అర్జీలను శిక్షణ సహాయ కలెక్టర్ స్వీకరించి వాటి పరిష్కారానికి ఆయా శాఖాధికారులకు పంపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. శాఖల వారిగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన పరిష్కారమయ్యేలా కృషి చేయాలన్నారు. అనంతరం శాఖల వారిగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ ప్రజావాణిలో ఉట్నూర్ ఆర్డీఓ కదం సురేష్, ఇన్‌చార్జి డిఆర్ఓ అరవింద్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగించాలి

ఆదిలాబాద్‌టౌన్ : బీసీ కుల, చేతి వృత్తుల వారికి ప్రభుత్వం అందించనున్న రుణ సాయం కోసం దరఖాస్తు గడువు పొడిగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రుణాల కోసం దరఖాస్తు చేసేందుకు లబ్దిదారులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం ఇబ్బందులు పడుతున్నారని, పక్షం రోజుల క్రితం దరఖాస్తులు చేసిన వారికి కూడా లభించడం లేదని తెలిపారు. అనేక మంది తహసీల్దార్ కార్యాలయాల వెంట రోజుల తరబడి తిరుగుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం దరఖాస్తుల గడువు మరికొన్ని రోజులు పొడిగించడంతో పాటు కుల, ఆదాయ ధ్రువ పత్రాలు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ముధోల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూర్ కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ ఆసిఫ్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కులస్తులకు మున్నూరు కాపు బంధు ప్రకటించి అరుులైన వారికి రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాపుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ప్రభుత్వం బిసిలకు ప్రకటించిన లక్ష రుణాల్లో అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో దశరథ్, రమేష్, సుభాష్, లవన్ పాల్గొన్నారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగింపు

ఆదిలాబాద్‌టౌన్ : ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రశాంతంగా కొనసాగుతోందని ఎస్పీ డి ఉదయ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. ప్రత్యేకంగా మహిళా అభ్యర్థులకు ముందుగానే సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులకు సూచనలు అందించారు. అభ్యర్థులు వేచి ఉండేందుకు కుర్చీలు, నీళ్లు, జిరాక్స్ సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు తమకు కేటాయించిన తేదీలలో మాత్రమే రావాలని తెలిపారు. ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా రాలేని పరిస్థితి ఉంటే తన కుటుంబ సభ్యులతో స్వీయ ధ్రువీకరణ పత్రంతో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకావాలని తెలిపారు. సోమవారం 505 అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 470 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎస్ శ్రీనివాసరావు, సమయ్ జాన్‌రావు, ఏఓ యూనిస్ అలీ పాల్గొన్నారు.

తెలంగాణ హయాంలో పల్లెల అభివృద్ధి

ఖానాపూర్ : తెలంగాణ హయాంలో పల్లెలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని రంగపేట్, సోమార్‌పేట్‌తండా, కొలాంగూడ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లెల్లో చిన్నచిన్న సమస్యలు ఉండటం సహజమన్నారు. వాటి పరిష్కారానికి అధికారులను గ్రామాల్లో తిప్పడం జరుగుతుందన్నారు. సీఎం కెసిఆర్ పాలనలో పల్లెలు చాలా అభివృద్ధి చెందాయన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

కాగజ్‌నగర్: టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్ష, కార్యదర్శులను సోమవారం ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వైద్య శాంతికుమారి, సోయం ఇందూరావు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా హేమంత్‌షిండే, ప్రీతి, కార్యదర్శిగా దుర్గయ్య, ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ కన్వీనర్‌గా సుభాష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మంగళవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వీరిని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా బాధ్యులు రమేష్, శ్రీనివాస్, నిరంజన్, మోహపతిరావు, హన్మంత్‌రావు, మహిపాల్, నారాయణ, తులసీరాం, సిహెచ్ శ్రీనివాస్, రవికుమార్, ఊశన్న పాల్గొన్నారు.

వాడవాడల్లో హరితోత్సవం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



ప్రభుత్వం తెలంగాణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా సోమవారం మండలంలోని వివిధ పంచాయతీల్లో సర్పంచులు, ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. దనోర-బిలో ఎంపిడిఓ పుష్పలత, ఇంద్రవెల్లిలోని అమరవీరుల స్థూపం వద్ద సర్పంచ్ కోరెంగ గాంధారి, ఎస్సై డి.సునీల్, అటవీ అధికారులతో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముధోల్ : మండల కేంద్రంతో పాటు చించాల, తరోడా, రాంటేక్, మచ్కల్, ఎడ్‌బిడ్ తదితర గ్రామాలలో సోమవారం హరితోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చించాల గ్రామంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక చెరువు కట్టపై ఈత మొక్కలను నాటారు. అలాగే ఆయా గ్రామాలలోని రోడ్లకు ఇరువైపులా వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ మహ్మద్ నజీర్ హుస్సేన్, ఎస్సైలు రమేష్‌గౌడ్, ప్రణీత్‌గౌడ్, ముధోల్ ఎస్ఐ సాయికిరణ్, ఎంపీడీవో సురేష్‌బాబు, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, ఎంపిఓ అమీర్‌ఖాన్, ఏపీవో శిరీషరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యదర్శులు పాల్గొన్నారు.



బాసర : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని, ఇందులో భాగంగా ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆలయ ఈవో విజయరామారావు అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ సుదర్శన్ గౌడ్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. మండల కేంద్రంలోని నర్సరీలో సర్పంచ్ లక్ష్మణరావు, ఎస్సై మహేష్, వైస్ ఎంపీపీ ఓని నర్సింగ్‌రావు మొక్కలు నాటారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అజయ్, ఏపీఓ సదానందచారి, పంచాయతీ కార్యదర్శి గోవిందరాజు పాల్గొన్నారు.

ట్రాక్టర్ డ్రైవర్లకు ఫీల్డ్ వేతనాలు చెల్లించడానికి అంగీకారం

- సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు

నవతెలంగాణ - రెబ్బెన

సింగరేణిలో వివిధ ఏరియాల్లో సివిల్ డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లకు ఫీల్డ్ వేతనాలు చెల్లించేందుకు సింగరేణి యాజమాన్యం అంగీకరించిందని, ఈ మేరకు యాజమాన్యం సర్క్యులర్ విడుదల చేసిందని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్లకు ఫీల్డ్ వేతనాలు చెల్లించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం(సీఐటీయూ) సింగరేణి యాజమాన్యానికి సెంట్రల్ లేబర్ అధికారులకు విజ్ఞప్తి చేసింది. దీనిపై రెండు నెలలుగా ఏఎల్‌సీ(సెంట్రల్) మధ్య చర్చలు జరుగుతున్నాయి. ట్రాక్టర్ డ్రైవర్లకు ప్రస్తుతం సివిక్స్ వేతనాలు చెల్లిస్తున్నారు. వీరికి ఫీల్డ్ వేతనాలు చెల్లించడం కోసం సింగరేణి యాజమాన్యం అంగీకరించిందన్నారు. ఈ మేరకు సోమవారం ఏఎల్‌సీ(సెంట్రల్) మధ్య జరిగిన చర్చల్లో అంగీకారం జరిగిందని, ఫీల్డ్ వేతనాలను 1-10-2022 నుండి అమలు చేయాలని సింగరేణి యాజమాన్యం అన్ని ఏరియాలకు ప్రత్యామ్నాయాలను కూడా విడుదల చేసిందన్నారు. ప్రస్తుతం ట్రాక్టర్ డ్రైవర్లకు రోజుకు రూ.577 చెల్లిస్తుండగా ఈ ఒప్పందం ప్రకారం 1-10-2022 నుండి రోజుకు రూ.695 వేతనాలు పెరగనున్నాయన్నారు. ప్రతి ట్రాక్టర్ డ్రైవర్‌కు నెలకు రూ.3069 అదనంగా పొందనున్నారని తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్లకు ఫీల్డ్ వేతనాలు చెల్లించేందుకు అంగీకరించిన బలరాం, జనరల్ మేనేజర్(పర్సనల్), కుమార్‌రెడ్డికి డీజీఎం పర్సనల్ కవిత నాయుడు, సింగరేణి పర్సనల్ అధికారులు అశోక్, తిరుపతి, దీనికి సహకరించిన డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్(సెంట్రల్) శ్రీనివాస్‌కు, అసిస్టెంట్ లేబర్ కమీషనర్ మహేష్, ఇతర సింగరేణి లేబర్ అధికారులకు, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం(సీఐటీయూ) సింగరేణి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ ఓదెలు, ట్రాక్టర్ డ్రైవర్లు పాల్గొన్నారు.

మద్యం దుకాణంలో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారుల తనిఖీలు

- నీళ్లు కలిపిన మద్యం బాటిళ్లు స్వాధీనం
- ఇద్దరిపై కేసు నమోదు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

దహెగాం మండల కేంద్రంలోని మద్యం దుకాణంలో సోమవారం మధ్యాహ్నం ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో నీళ్ల కలిపిన మద్యం బాటిళ్లు స్వాధీనమయ్యాయి. కాగజ్‌నగర్ ఎక్సైజ్ సీఐ విలాస్ తెలిపిన ప్రకారం దహెగాంలోని శ్రీచస్వి మద్యం దుకాణంలో నీళ్లు కలిపిన మద్యం బాటిళ్లు విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు హైద్రాబాద్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ లతీఫ్, ఎక్సైజ్ సీఐ విలాస్, ఎస్ఐ రాజేందర్‌లు దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో 14 ఆఫీసర్స్ చాయిస్ మద్యం ఆఫ్ బాటిళ్లలో నీళ్లు కలిపినట్లు తేలింది. ఆ బాటిళ్లను సేకరించిన అధికారులు ఆ దుకాణం నౌకరినామా అయిన తుమ్మిడె కమలాకర్, తోట చందులపై కేసు నమోదు చేశారు. మద్యం దుకాణాన్ని మంగళవారం సీజ్ చేయనున్నట్లు సీఐ విలాస్ తెలిపారు.

రూ.74లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-నస్పూర్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సింగరేణి ఉద్యోగి మోరే రమేష్ తల్లిదండ్రులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ అపర్ణరెడ్డి ఆధ్వర్యంలో రూ.74 లక్షల ప్రమాద బీమా చెక్కును శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి, గుర్తింపు సంఘం నాయకులు సురేందర్‌రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు ఖాదిర్, డీజీఎం పర్సనల్ నరేందర్‌రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అపర్ణరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుసంధానంతో కార్మికుల ప్రమాద బీమా ఒప్పందం జరిగిందని, కార్మికులు తమ తమ బ్యాంకు ఎకౌంట్లను కార్పొరేట్ శాలరీ ఎకౌంటుగా మార్చుకోవాలని కోరారు. జనరల్ మేనేజర్ మాట్లాడుతూ రమేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ప్రతి ఒక్క కార్మికుడు బ్యాంక్ అందించే సేవలపై అవగాహన కలిగి ఉండాలని, వాటి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

చిన్నసిద్దాపూర్ అటవీ ప్రాంతంలో వనమేదం



నవతెలంగాణ - బెజ్జూర్

ఒక పక్క ప్రభుత్వం హరితహారం పేరుతో లక్షలు వెచ్చించి చెట్లను నాటే కార్యక్రమం చేపడుతుంటే మరో పక్క అటవీ ప్రాంతాల్లో ఉన్న టేకు చెట్లను కాపాడలేని పరిస్థితిలో అటవీ శాఖ అధికారులు ఉన్నారు. బెజ్జూర్ రేంజ్ పరిధిలోని చిన్నసిద్దాపూర్ అటవీ ప్రాంతంలో పదుల సంఖ్యలో టేకు మొక్కలు నేలరాలుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకునీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో అటవీ ప్రాంతంలోని టేకు చెట్లు కానరాకుండా పోతున్నాయి. వారం వ్యవధిలోనే టేకు చెట్లను నరికి స్మగ్లింగ్ చేస్తున్న అధికారులకు కనిపించకపోవడం శోచనీయం. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మండలవాసులు కోరుతున్నారు. ఈ విషయమై ఎఫ్ఆర్ఓ దయాకర్‌ను వివరణ కోరగా టేకు చెట్లను నరికిన విషయం తన దృష్టికి వచ్చిందని, దీనిపై విచారణ చేపడతామని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఎస్పీని కలిసిన నూతన సీఐలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నూతనంగా నియమితులైన సిఐలు ఎం అశోక్, ఐ సైదారావు ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డిని సోమవారం పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సిఐగా పనిచేసిన ఎం అశోక్ రెండవ పోలీస్‌స్టేషన్ సిఐగా బాధ్యతలు చేపటారు. ఆదిలాబాద్ రూరల్ సీఐ బి రఘుపతి స్థానంలో ఉట్నూర్ సిఐగా పనిచేసిన ఐ సైదారావు వచ్చారు. వీరు ఎస్పీని కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఇరువురు అధికారులతో శాంతి భద్రతల విషయంపై రానున్న ఎన్నికల సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

మొక్కలు నాటిన ఎస్పీ

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి అదనపు ఎస్పీలతో కలిసి హెడ్‌క్వార్టర్స్‌లో మొక్కలు నాటారు. స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో కలిసి బాలికల గురుకుల కళాశాలలో మొక్కలు నాటరు. జిల్లా పోలీసులు అన్ని కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎస్ శ్రీనివాసరావు, సమయ్ జాన్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ జె కృష్ణమూర్తి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ డి వెంకట్, ఎం వంశీకృష్ణ బి శ్రీపాల్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై అన్వర్ ఉల్ హక్, స్పెషల్ బ్రాంచ్, రిజర్వ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

పాయల్ శంకర్, రాథోడ్ రమేష్‌వి అసత్య ఆరోపణలు : ఎంపీ సోయం

నవతెలంగాణ-తలమడుగు



తనపై కొద్ది రోజుల నుండి సోషల్ మీడియాలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్, మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎంపీ సోయం బాపురావు అన్నారు. కొన్ని విషయాల్లో ముక్కు సూటిగా మాట్లాడడం వల్లనే వారి ఆటలు సాగడం లేదని తెలిపారు. సోమవారం రుయ్యాడి గ్రామంలో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోషల్ మీడియాలో ముఖ్యంగా ఎంపీ నిధులను దుర్వినియోగం చేశానని ఆరోపణలు చేస్తున్నారన్నారు. నిధులపై కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. వివరణ తీసుకోకుండా ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఇల్లు, కొడుకు పెండ్లి పనుల్లో బిజీగా ఉండడంతో బిజెపి కార్యకర్తలను కలవలేకపోయానన్నారు. నిరక్షరాస్యులుగా మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. ఆదివాసీ బిడ్డను కావడంతోనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎంపీగా గెలిచిన తర్వాత బిజెపిని ఒక స్థాయికి తీసుకొచ్చానన్నారు. ఇక నుండి వారి ఆటలు సాగవని తెలిపారు.

పద్మశాలీల అభివృద్ధికి కృషి చేయాలి



నవతెలంగాణ-జైపూర్

అఖిల భారత పద్మశాలి సంఘం అనుబంధంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘంతో కలిసి మండల పద్మశాలి కుల సంఘాలు పద్మశాలి కుటుంబాల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా గౌరవ అధ్యక్షులు గడ్డం సుధాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పద్మశాలి సంఘ నాయకులు మార్త మారుతి, గుండు తిరుపతి, ఆవిడపు గణేష్ ఆధ్వర్యంలో నూతన మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సంఘాలతో పాటు మండల సంఘాలను బలోపేతం చేసుకోవడంతో పాటు సమస్యల పరిష్కారం, అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందిపుచ్చుకోవడం కోసం నూతనంగా ఏర్పడిన కమిటి కనీసం నెలలో ఒకసారి సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండల కేంద్రంలో పద్మశాలి కళ్యాణ మండపం నిర్మించుకోవడం కోసం పద్మశాలి కుటుంబాల వారు ఆర్థికంగా సహాయ సహకారం అందించాలన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సంఘం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్, సింగరేణి పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిలువేరు సదానందం అప్పటికప్పుడు రూ.10వేలు విరాళం ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటి అధ్యక్షులు వేముల మల్లేష్, ప్రధాన కార్యదర్శి దుస్స భూమయ్య, ఉపాధ్యక్షులు అడిచర్ల రాజయ్య, ఇప్పలపల్లి బాపు, కార్యదర్శులు బొద్దున రాజన్న, ఆవిడపు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులు అంకం వెంకటస్వామి, మంతెన నరేష్, కోశాధికారి ఆవిడపు చంద్రశేఖర్‌తో ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులతో పాటు మంచిర్యాల టౌన్ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి నీలి శ్రీనివాస్, వివిధ గ్రామాలకు చెందిన కుల సభ్యులు పాల్గొన్నారు.

దేశంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



నవతెలంగాణ-జన్నారం

దేశంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బోర్లకుంట ప్రభుదాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అశాంతి, హింస, అసత్యాలు రాజ్యమేలుతున్నాయని, అలాంటి వాటిని కూకటి వేళ్లతో పెకిలించి వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశం భిన్నత్వంలో ఏకత్వానికి చిహ్నం అని, వాటిని కాపాడడానికే భారత్ జోడో అనే నినాదంతో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సుమారు 4000 కిలోమీటర్ల పాదయాత్ర చేసి నాడు ఆది శంకరాచార్యుల తర్వాత రెండవ వ్యక్తిగా రాహుల్‌గాంధీ చరిత్ర పుటల్లోకి ఎక్కారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఫసీఉల్లా, జిల్లా నాయకులు దాముక కమలాకర్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి హేమంత్‌చారి, పట్టణ అధ్యక్షులు దుమల్ల రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇందయ్య, బీసీ సెల్ కార్యదర్శి బొంతల లక్ష్మణ్, తపాల్‌పూర్ గ్రామ అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, సీనియర్ నాయకులు తాటికొండ శ్రీనివాస్, బీనవేని గంగన్న, దేవయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, అబ్దుల్ ముజ్జు, దుమల్ల ప్రవీణ్, ప్రశాంత్, జయ్‌కుమార్ పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షలో 11మంది డిబార్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో సోమవారం జరిగిన డిగ్రీ పరీక్షల్లో రాష్ట్రంలో 18 మంది డిబారైనట్లు కేయు పరీక్షల విభాగం అధికారులు మల్లారెడ్డి, నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 11 మంది డిబారైనట్లు తెలిపారు.

నేటి డిగ్రీ పరీక్ష వాయిదా

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20న మంగళవారం విద్యా దినోత్సవం నిర్వహిస్తున్న సందర్భంగా ఆ రోజు జరిగే 2వ, 6వ సెమిస్టర్ పరీక్షను వాయిదా వేసినట్లు ప్రకటించారు. తిరిగి 2వ సెమిస్టర్ పరీక్షను జులై 6న, 6వ సెమిస్టర్ పరీక్షను జులై 15న నిర్వహిస్తామని, మిగతా పరీక్షలు యధావిధిగా కొనసాగిస్తామని వివరించారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సిరికొండ



పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సురేష్‌కు నేరడిగొండ(జి) గ్రామ సర్పంచ్ అర్క జగన్, ఉపసర్పంచ్ సీతారాంలు వినతిపత్రాన్ని అందజేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న కార్యదర్శిని తమ గ్రామ పంచాయతీ నుంచి తొలగించాలని కోరారు.

విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఆశ్రమం పాఠశాలల్లోని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఎస్‌యూ ప్రధాన కార్యదర్శి మర్సకోల అశోక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జూన్ 12 నుండి పాఠశాలలు పునప్రారంభం అయిన సందర్భంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాల కరువయ్యాయని అన్నారు. విద్యార్థులకు ప్రత్యేక మరుగుదొడ్లు, పుస్తకాల పంపిణీ, నాణ్యమైన భోజనం, పాఠశాల ఏకరూప దుస్తులు తగు సమయంలో రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బోధన సిబ్బంది లేక నాణ్యమైన బోధన అందించడం లేదని అన్నారు. హాస్టల్ పాఠశాలలను వేరువేరుగా చేయాలని అన్నారు. గిరిజన విద్యను పర్యవేక్షించడానికి ప్రత్యేక ఏజెన్సీ జిల్లా విద్యాధికారిని నియమించాలని, ఆదివాసీ విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తూ ఐటీడీఏ డీడీకి వినతిపత్రాన్ని అందజేశారు.

న్యాయ విజ్ఞాన అవగాహనా సదస్సు



నవతెలంగాణ-బేల

మండలంలోని డోప్టాల గ్రామంలో సోమవారం న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమా దేశ్‌పాండే మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్ పిల్లలు లైసెన్స్ లేకుండా వాహనాలను నడుపరాదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారు ఏవైనా కోర్టు సంబంధించిన సమస్యలు ఉన్నట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నుంచి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడకుంటవార్ రాకేష్, ఉపసర్పంచ్ అంకత్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రణయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫీజు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి



నవతెలంగాణ-నిర్మల్

ఫీజు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే మహేందర్ అన్నారు. ఫిర్యాదు విభాగంలో అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా మాట్లాడారు. కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కి, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులను అక్రమంగా వసూలు చేస్తూ, విద్యార్థుల తల్లిదండ్రుల రక్త మాంసాలతో వ్యాపారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాసంస్థల్లో పుస్తకాలు, స్టడీ మెటీరియల్, డ్రెస్‌ల పేరుతో అమ్మకాలు చేస్తూ విద్యను దుకాణాల్లో సరుకుల్లాగా కేజీల ప్రకారం అమ్మకానికి పెట్టారని మండిపడ్డారు. అక్షరాలపై లక్షల వ్యాపారం చేస్తున్న కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలపైన విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. ప్రయివేట్ కార్పొరేట్ పాఠశాలలో కచ్చితంగా సంబంధిత జీఓ పాటించాలని అన్నారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సందర్శిస్తామని నిబంధనలు పాటించని పాఠశాలల గుర్తింపు రద్దయ్యేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శ నవీన్, నాయకులు నాగలక్ష్మి, వీక్షణ మల్లేష్ పాల్గొన్నారు.

మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-సిరికొండ

మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వర్ణను ఆ సంఘం నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రాలలో విద్యార్థుల సౌకర్యం కోసం హాస్టల్ భవన నిర్మాణం కోసం ఎకరం స్థలాన్ని కేటాయించి, రూ.2కోట్ల నిధులను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు బొడ్డు అనిల్, దత్తు, సాయి, రమేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

సకాలంలో ధృవపత్రాలు అందజేయాలి



నవతెలంగాణ-లక్ష్మణచాంద

బీసీ కులాలకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో లబ్ధిదారులు తహసీల్దార్ కార్యాలయం, మీ సేవ కేంద్రాల చుట్టూ ఆదాయ ధృవీకరణ పత్రం, నివాసం, కుల ధృవీకరణ పత్రాల కొరకు తిరుగుతూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ మండలాధ్యక్షులు పొలాస గోవర్ధన్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కవితరెడ్డికి వినతిపత్రం అందజేశారు. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో నిరసన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు రంజిత్, మెంగు అనిల్, గంగాధర్ పాల్గొన్నారు.

రేపు వైద్యాధికారుల నియామకానికి కౌన్సెలింగ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆయుష్ విభాగంలో వైద్యాధికారుల నియామకానికి ఈ నెల 21న ఉదయం 11 గంటలకు ఆదిలాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయుర్వేద విభాగంలో ఐదుగురు (రిజిస్ట్రేషన్ నంబర్ 8, 30, 6, 11, 25) హోమియో విభాగంలో ఒక వైద్యుడి (రిజిస్ట్రేషన్ నెంబర్ 19) నియామకం చేపడుతున్నట్టు తెలిపారు. అభ్యర్థులు తమ ధృవపత్రాలతో హాజరు కావాలని ఆయన సూచించారు.

ఘనంగా హరిత దినోత్సవ వేడుకలు

- మొక్కలు నాటిన ప్రధాన న్యాయమూర్తి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం రిమ్స్ ఆవరణలో తెలంగాణ హరితోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్ పాల్గొని మొక్కలను నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ డా.రాథోడ్ జైసింగ్, ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా.అశోక్, ప్రిన్సిపాల్ డా.సంజయ్ వంజరి, డా.సరోజ, డా.విద్య విల్సన్, డా.రత్న కుమారి, డా.తిప్పే స్వామి, డా. సందీప్ జాదవ్, ముఖ్య విభాగాల వైద్యులు, జూనియర్ డాక్టర్స్, సీనియర్ రెసిడెంట్స్ కళాశాల, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నార్నూర్ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని అందుకని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలాజీ కాంబ్లే, హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాస్‌లు అన్నారు. సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, గుంజాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు పెంచడం వలన పర్యావరణ సమతుల్యత నెలకొని గ్రామ ప్రాంతంలో సస్యశ్యామలంగా మారుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.ఉదయ్ కుమార్, ఏజీఎంసీ కే.వెంకటరమణ, అధ్యాపకులు ఎల్ సుజాత, డి.సుజాత, వైద్యసిబ్బంది హిమబిందు, ఈశ్వరి, సత్యశీల, జ్యోతి పాల్గొన్నారు.

సిరికొండ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీడీఓ సురేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చేపట్టిన హరితోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో కూడా హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అతుల్ కుమార్, సర్పంచ్ నర్మద పెంటన్న, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గీరయ్య, ఉపసర్పంచ్ తోకల చిన్న రాజన్న, ఎంపీటీసీ పర్వీన్ లతీఫ్, పంచాయతీ కార్యదర్శి అరుణ్, ఆశ వర్కర్ జ్యోతి పాల్గొన్నారు.

నిర్మల్ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఎస్పీ ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి, ఈ సందర్భంగా మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మొక్కలు నాటడం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన అహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయడం గురించి మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. రాబోవు తరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించాలనే ఉద్యేశంతో రాష్ట్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాల నుండి హరితహారం కార్యక్రమంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ రవీందర్‌రెడ్డి, నిర్మల్ డివిజన్ డీఎస్పీ జీవన్‌రెడ్డి, ఎస్బీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు రమేష్, రామకృష్ణ, ఆర్ఎస్సైలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : తెలంగాణ దశబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని కేజీబీవీ పాఠశాలలో హరితోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్ ముఖ్యఅతిధిగా హజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతీ గ్రామంలో విరివిగా చెట్లు పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, ఎంపీడీఓ మోహన్, ఎంపీఓ నసీరుద్దీన్, తహసీల్దార్ కవితరెడ్డి, ఉప అటవీ క్షేత్రధికారి నజీర్, కేజీబీవీ ప్రత్యేక అధికారి నవిత, ఏపీఓ ప్రమీల, ఐకేపీ సిబ్బంది, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్ : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవాన్ని రెండో బెటాలియన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని యాపల్‌గూడ బెటాలియన్ ఆవరణలో ఏర్పాటు చేసిన నర్సరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెటాలియన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రగతి పథంలో సాగేందుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇంతటి నర్సరీ ఏర్పాటు చేయటానికి కృషి చేసిన ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, కమాండెంట్ ఆర్.వేణుగోపాల్, అసిస్టెంట్ కమాండెంట్ ఫణి, ఇతర ఉన్నతాధికారులతో పాటు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి రాజు, ఎంపీపీ గండ్రత్ రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ప్రహ్లద్, బీఆర్ఎస్ నాయకులు సాజిదోద్దీన్, చందాల రాజన్న, కనక రమణ, గ్రామసర్పంచ్ పెందూరు గంగారాం, నారాయణ పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని చిలుకూరి లక్ష్మీనగర్‌లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు దేశవ్యాప్తంగా విశేష స్పందన లభించిందని పేర్కొన్నారు. కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సంజీవరెడ్డి, నాయకులు నగేష్, సాదిక్, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

కడెం : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించి, స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అశాంతి, హింస, అసత్యాలు రాజ్యమేలుతున్నాయని అన్నారు. ఈ దేశం భిన్నత్వంలో ఏకత్వానికి చిహ్నమని వాటిని కాపాడటానికే భారత్ జోడో అనే నినాదంతో రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సుమారు 4వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ తరి శంకర్, లింగాపూర్ మాజీ ఎంపీటీసీ కసుల భూమన్న, నాయకులు సలీమ్, నీటి సంఘం డైరెక్టర్ రహీమ్, అశోక్, నర్సయ్య, రాజన్న పాల్గొన్నారు.



రెండో విడత గొర్రెల పంపిణీ వెంటనే ప్రారంభించాలి



నవతెలంగాణ-తలమడుగు

రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ వెంటనే ప్రారంభించాలని మండల గొర్రెల కాపర్ల సహకార సంఘం అధ్యక్షులు రవికాంత్ యాదవ్ అన్నారు. సోమవారం రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ అజీమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గొర్ల పంపిణీని వెంటనే ప్రారంభించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పథకానికి లబ్ధిదారుల నుంచి డీడీలు కట్టించి, సంవత్సరం పూర్తవుతున్నా ఇప్పటివరకు పంపిణీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మల్లయ్య, పిడుగు వెంకన్న, శ్రీకాంత్, నర్సయ్య పాల్గొన్నారు.

సిరికొండ : రాష్ట్ర ప్రభుత్వం గొల్ల, కురుమల కోసం రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వర్ణను ఆ సంఘం నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు రాష్ట్రంలో గొల్ల కురుమల కోసం గొర్రెల పంపిణీకి రూ.43వేల 350లను ప్రభుత్వానికి డీడీ రూపంలో చెల్లించామని అన్నారు. డీడీ చెల్లించి పది నెలలు కావస్తున్నా, ఇప్పటి వరకు గొర్రెలను పంపిణీ చేయలేదని, అప్పు చేసి చెల్లించామని అన్నారు. చేసిన అప్పుకు వడ్డీ చెల్లించలేక పోతున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రభుత్వం గొర్రెల పంపిణీ గురించి మాట్లాడుతుందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి గొర్రెల పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గొర్ల రాజన్న, లక్కం మల్లేష్ యాదవ్, మహేష్, రాములు, అంజయ్య, విలాస్ పాల్గొన్నారు.

కనీస అవసరాలు కల్పించడంలో ఎమ్మెల్యే విఫలం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే జోగు రామన్న ప్రజలకు కనీస అవసరాలు కల్పించడంలో విఫలమయ్యారని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని ఖానాపూర్ వార్డు నెంబర్ 32లో పర్యటిస్తూ సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు నీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పాయల శంకర్ మాట్లాడుతూ వేలకోట్ల రూపాయలు పట్టణ అభివృద్ధికి వెచ్చించామని చెప్పుకునే జోగు రామన్న ఆత్మవిమర్శ చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే ఇంటికి కేవలం కిలోమీటరు దూరంలో ఉన్న ఖానాపూర్‌లో మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని అన్నారు. తీవ్రమైన ఎండల్లో ప్రజలు మంచి నీటికోసం నానా యాతన పడుతున్నారని అన్నారు. మిషన్ భగీరథ పేరుతో రాష్ట్రప్రభుత్వం రూ.లక్షల కోట్ల మిగేసిందని ఆరోపించారు. పట్టణంలో 60 శాతం ఇండ్లలో పైపులు వేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, అరిఫ్, జబీర్, ముకుంద్, శ్రీనివాస యాదవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



ప్రజలకు పోలీసులు నాణ్యమైన సేవలందించాలి

నవతెలంగాణ-నిర్మల్

ప్రజలకు, పోలీసులు నాణ్యమైన సేవలందించాలని ఎస్పీ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల విభాగం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఫిర్యాదుదారులు తమ సమస్యలను ఎస్పీకి తెలియజేసి అర్జీలను అందజేశారు. సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని, వారితో స్నేహబావంగా మేసులు కోవాలని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గించే వారిపట్ల కఠినంగా చట్టరీత్యా చర్యలుంటాయని అన్నారు. పోలీసుల సాయం కావాలనుకున్నవారు పోలీసు స్టేషన్‌లో నిర్భయంగా దరాఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనుమాస్పద వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వస్తే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలని సూచించారు. లేదా జిల్లా వాట్సప్ నెంబర్ 8712659599కు సమాచారం తెలియజేయాలని కోరారు.

కార్మికుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి : మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పారిశుధ్య కార్మికులు ప్రజాసేవనే కాకుండా వ్యక్తిగత ఆరోగ్యంపై దృష్టి సారించాలని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. జిఓ మెడ్ హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం షుగర్ వ్యాధి అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, కమిషనర్ శైలజలు హాజరయ్యారు. మొదట షుగర్ టెస్ట్ పరీక్షలను చైర్మన్‌కు నిర్వహించిన అనంతరం మున్సిపల్ కార్మికులకు టెస్టులు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పనిలో నిమగ్నం అవుతూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ఉప్పు, నూనెల వినియోగాన్ని తగ్గించినట్లయితే ఆరోగ్యాన్ని కాపాడుకున్న వారు అవుతారని సదస్సు నిర్వాహకులు తెలిపారు.

పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-నార్నూర్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఏంపల్లి(జి) గ్రామంలో క్రొత్త గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎంపీపీ కనక మోతుబాయి స్థానిక సర్పంచ్ రాథోడ్ గోవింద్ భూమిపూజ చేశారు. భవన నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పైకు, అమృత్‌రావు పటేల్, మాణిక్‌రావు పటేల్, దాదిరావు, భీంరావు, శ్రీరామ్, న్యానోబా, అంకోష్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-సిరికొండ

18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని మండల తహసీల్దార్ వర్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు సుంకిడి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశ్నించే హక్కు కేవలం ఓటు హక్కుతోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ విలాస్, అంగన్‌వాడీ టీచర్ రాణీ పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీ యూనివర్సిటీ వద్ద బీజేపీ మహిళా మోర్చా నిరసన



నవతెలంగాణ-బాసర

నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీ యూనివర్సిటీ వద్ద రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి బీజేపీ నాయకులు భారీ కేడ్లను తోసుకొని యూనివర్సిటీలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా మహిళా పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థినులు మృతి చెందిన ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. పోలీసులు ఉన్నది విద్యార్థులకు కాపలాగా లేకపోతే అరెస్టులు చేయడానికా అని ప్రశ్నించారు. ముందుగా యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలను పరిష్కారించాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. వీరిని అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. వీరి వెంట నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షురాలు అలివేలు మంగ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు రజిని వైద్య జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సామ భూలక్ష్మి జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్‌రెడ్డి, మెడిసిమ్మె రాజు, బాసర మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి లింగారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నే రవీందర్ పాల్గొన్నారు.

బాసర ఆలయంలో గోపూజ మహోత్సవం

నవతెలంగాణ-బాసర

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం సరస్వతిదేవి ఆలయంలో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గోశాలలో గోపూజ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవులకు స్థానాచార్యులు ప్రవీణ్ పటాక్, ఆలయ అర్చకులు, వేద పండితులు వేద మంత్రోచ్చారణలతో గోపూజను ఆలయ ఈఓతో వేడుకగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ ఈఓ విజయరామరావు, ఏఈఓ సుదర్శన్ గౌడ్, పండితులు పాల్గొన్నారు.

www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
మంగళవారం 20 జూన్ 2023

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-కెరమెరి



ఇటీవల మండలానికి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ సయ్యద్ జమీర్ ఖాన్‌ను కోవ లక్ష్మీ యువ సైన్యం నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. కార్యక్రమంలో కోవ లక్ష్మీ యువ సైన్యం మండల అధ్యక్షుడు కోట్రంగె శ్రీనివాస్, నాయకులు పెందోర్ శ్రీనివాస్, కినక సకారాం, సెడ్మకి భీర్షావ్, అంకిత్, సెడ్మరావు, బీఆర్ఎస్ నాయకులు అడా రాంచందర్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ - దహెగాం



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించినట్టు జెడ్పీటీసీ శ్రీరామారావు తెలిపారు. దహెగాంకు చెందిన మల్లేష్ రూ.17 వేలు, రమేష్ రూ 18 వేలు, జనార్ధన్‌కు రూ.13 వేలు, లావణ్యకు రూ.60 వేలు, తంగడిపెల్లి వెంకటేశంకు రూ.60 వేల చెక్కులను కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు అందజేశామన్నారు. కార్యక్రమంలో నాయకులు పుప్పాల సంతోష్, ప్రకాష్‌గౌడ్, ప్రసాద్‌రాజు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలి



నవతెలంగాణ-జన్నారం

అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు జాడి గంగాధర్, అంగన్వాడీ టీచర్ జాడి సంజీవరాణి అన్నారు. సోమవారం తిమ్మాపూర్ అంగన్వాడి కేంద్రం-1లో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికారాన్ని అందించారు. 3సంవత్సరాలు నిండిన పిల్లలను తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు.

యోగాడేలో పాల్గొనాలి

నవతెలంగాణ - సిర్పూర్(టి)

కేంద్ర ప్రభుత్వ నిర్దేశికత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 21న యోగా డేను నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ రాజేశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీన్ని ప్రత్యేక దినంగా ప్రకటించిందని, 21న ఉదయం 9గంటలకు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో యోగా డే నిర్వహిస్తామన్నారు. యువతి, యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కాసిపేట

ఏఐసీసీ మెంబర్ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు స్వగ్రామం ధర్మారావుపేటలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేముల కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగాల కుటుంబం నుంచి వచ్చి సాధారణ వ్యక్తిగా దేశంలో పర్యటిస్తూ, కుల మతాల పేరిట దేశ ప్రజలను మోసగిస్తున్న బీజేపీ నాయకుల మోసాలను దేశ ప్రజలకు తెలియజేసేందుకు రాహుల్ గాంధీ జోడో యాత్రను సాగించాడన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సిద్ధం తిరుపతి, ఎంపీటీసీలు పార్వతి మల్లేష్, భీంరావు, సీనియర్ నాయకులు మెరుగు శంకర్, కనకరాజు, వెంకటేష్, రాజమౌళి, గోపి, శీను, మహంకాళి, చారి పాల్గొన్నారు.

గిరిజన యూనివర్సిటీపై స్పష్టమైన హామీ ఇవ్వాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుపై స్పష్టమైన హామీ ఇవ్వని పక్షంలో ముఖ్యమంత్రిని అడ్డుకుంటామని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ అన్నారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎన్నో సంవత్సరాల కల, కలగానే ఉందన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు. అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినా హామీ మాత్రం నెరవేరడం లేదన్నారు. విద్యార్థులు చదువుకు దూరమై వ్యవసాయం, భవన నిర్మాణ పనులు చేసుకుంటూ కూలీలుగా మారుతున్నారని తెలిపారు. ఎందరో విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తర్వాత డిగ్రీ, పీజీ ఉన్నత విద్య అభ్యసిద్దామంటే జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం ఆవేదనకు గురి చేస్తోందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుపై స్పష్టమైన హామీ ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. 24న కలెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవానికి సీఎం రానున్న నేపథ్యంలో ఇక్కడున్న విద్యార్థుల కొరకు గిరిజన విశ్వవిద్యాలయం మంజూరుకు హామీ ఇవ్వకపోతే అదే రోజు విద్యార్థి, యువకులను కదిలించి కెసిఆర్ పర్యటన అడ్డుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో అధ్యక్షుడు శ్యామ్‌రావు, జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్‌కుమార్, గెడం టికానంద్, ఉపాధ్యక్షులు పురుషోత్తం, నిఖిల్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వంలోనే అభివృద్ధి



నవతెలంగాణ- కాసిపేట

- ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

తెలంగాణ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమైందని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మండలంలోని సోనాపూర్ ప్రైమరీ పాఠశాలలో మన ఊరు మన బడి కింద రూ.23 లక్షల నిధులతో నిర్మించిన పాఠశాల ఆధునీకరణ పనులు, ప్రహరీ గోడ, వంట గది, మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రారంభించారు. గట్రావ్‌పల్లి, మద్దిమాడ గ్రామ పంచాయతీల్లో నూతన గ్రామ పంచాయతీల భవన నిర్మాణ పనులను, దేవాపూర్‌లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. దీంతో పాటు దేవాపూర్, సోనాపూర్, గట్రావ్‌పల్లి, మద్దిమాడ గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద, మధ్య తరగతి విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తుందన్నారు. ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వంలో అన్ని రకాల అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, ఎంపీపీ రొడ్డ లక్ష్మి, జడ్పీటీసీ చంద్రయ్య, వైస్ ఎంపీపీ విక్రంరావు, ఎంపీడీవో ఎంఏ అలీం, ఎంఈవో వాసాల ప్రభాకర్, సర్పంచులు మడావి తిరుమల, ఆడె జంగు, పెంద్రం రాజు, సుశీల, ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజులారెడ్డి, ఎంపీవో నాగరాజు, నాయకులు అట్టెపల్లి శ్రీనివాస్, కార్యదర్శి కవిత పాల్గొన్నారు.

వార్తల సేకరణతో పాటు సామాజిక సేవ

నవతెలంగాణ-జైపూర్

ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడమే కాకుండా సామాజిక సేవలో కూడా జైపూర్ ప్రెస్‌క్లబ్ ముందుంటుందని నిరూపించుకుంది. మండుతున్న ఎండల్లో మండల కేంద్రానికి వచ్చిపోవు వారికి మజ్జిక పంపిణీ చేయాలని తలచిన ప్రెస్‌క్లబ్ సభ్యులు స్థానిక బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ గోదారి రమాదేవి లక్ష్మన్, జెడ్పీటీసీ మేడి సునిత తిరుపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బలమూరి అరవింద్‌రావుతో పాటు మండల పరిధి వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరై ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి బస్సుల్లో ప్రయాణిస్తున్న 800 మందికి మజ్జిక ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఇంతటితో ఆగకుండా మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కరుణాకర్, దుర్గాప్రసాద్ తెలిపారు. ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన మజ్జిక పంపిణీ కార్యక్రమానికి సహకరించిన నర్వ గ్రామ పంచాయతి సర్పంచ్ దూట రాజకుమార్‌ను ప్రెస్‌క్లబ్ సభ్యులతో పాటు నాయకులు అభినందించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు ఎంపీడీఓ సత్యనారాయణ పాల్గొన్నారు.



కుల ధ్రువీకరణ పత్రాలు తొందరగా ఇవ్వాలి



నవతెలంగాణ-జన్నారం

తహసీల్దార్ కార్యాలయంలో బీసీ కుల ధ్రువీకరణ పత్రాలను తొందరగా ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాజేశ్వర్ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయాల్లో సర్వర్ డౌన్ సమస్యతో కుల ధృవీకరణ పత్రాలు త్వరగా ఇవ్వకపోవడంతో బీసీ కులాలు లక్ష రూపాయల సాయానికి దరఖాస్తు చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నెల 20తో గడువు ముగుస్తుందని ప్రభుత్వం తెలపడంతో బీసీ కులాల వారు ఆందోళనకు గురవుతున్నారని, వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ ఇట్యాల కిషన్‌కు వినతిపత్రం అందించారు. నిరసన కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కనికరం అశోక్ పాల్గొన్నారు.

ఆర్అండ్ఆర్ ప్లే స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-నస్పూర్

ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న ఆర్అండ్ఆర్ ప్లే స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ట్రస్మా నస్పూర్ మండల అధ్యక్షుడు ఎలాంటి అనుమతి లేకుండా ప్లే స్కూల్ నడుపుతున్నాడని, అదేవిధంగా డాన్ పబ్లిక్ స్కూల్లో కనీస వసతులు లేవని, రెండు క్లాసుల పిల్లలను ఒకే తరగతిలో కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా పాఠశాలకు కాంపౌండ్ వాల్ కూడా లేని పరిస్థితిలో హైస్కూల్ ఉందన్నారు. మండలంలో ప్రతి ప్రైవేట్ పాఠశాలలో కనీస వసతులు లేవన్నారు. అధికారులు వెంటనే స్పందించి కనీస వసతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, లేనిచో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దాగం శ్రీకాంత్, మండల అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, ఇదినూరి అభినవ్ పాల్గొన్నారు.

మొక్కల పెంపకం బాధ్యతగా తీసుకోవాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మీ
- ఘనంగా హరితోత్సవ కార్యక్రమం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మొక్కల పెంపకం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మీ అన్నారు. జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావ్, ఎస్పీ సురేష్‌కుమార్, అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు జగ్గాగౌడ్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ మొక్కల పెంపకం బాధ్యతగా తీసుకోవాలన్నారు. అటవీ శాతం పెంపకంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుందన్నారు. భవిష్యత్ తరాల కోసం అడవులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అడవులకు పెట్టింది పేరుగా మన ప్రాంతమని తెలిపారు. గతంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల అటవీ ప్రాంతం కనుమరుగైందని, ఇది గమనించిన సీఎం కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా హరితహారం ద్వారా మొక్కలు నాటి పచ్చదనాన్ని నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ప్రతి ఏటా ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటడం జరుగుతుందని వివరించారు. అడవుల సంరక్షణ కోసం పాటుపడుతున్న అటవీశాఖ అధికారులను అభినందించారు. జిల్లా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ తమ ఆధ్వర్యంలో 3696.70 హెక్టార్లలో ప్లాంటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, అటవీ ప్రాంతం మధ్యలో 796 హెక్టార్ల విస్తీర్ణంలో ప్లాంటేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 243వేల పైచిలుకు హెక్టార్లలో మన జిల్లా అడవులు విస్తరించి ఉన్నట్లు తెలిపారు. చెక్ డ్యాములు పులుల సంరక్షణ అటవీ సంరక్షణ చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. దీంతోపాటు ప్రజలకు ఆహ్లాదం కలిగించేందుకు అర్బన్ పార్కులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో మొక్కల విశిష్టత గురించి పాటల ద్వారా అవగాహన కల్పించారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జిల్లాలో అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధికి సంబంధించిన లఘు చిత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం అటవీ శాఖ కార్యాలయం నుండి సుభాష్ చంద్రబోస్, కొమురం భీం చౌక్‌ల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అరిగెల నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున్, ఏఎంసీ చైర్మన్ మల్లేష్, సింగిల్ విండో చైర్మెన్ అలీబిన్ అహ్మద్, ఎఫ్‌డీఓ విజయ్‌కుమార్, ఎఫ్ఆర్ఓ అప్పలకొండ, దయాకర్, శ్రీనివాస్, మజారుద్దీన్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

జన్నారం : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి హరిత తెలంగాణకు సహకరించాలని ఎఫ్‌డిఓ మాధవరావు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు జాడి గంగాధర్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయం ముందు, తిమ్మాపూర్ గ్రామంలోని ఐటీడీఏ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో వేరువేరుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కలు నాటడమే కాదు వాటికి నీరు పోసి సంరక్షించి వృక్షాలుగా తయారు చేసినప్పుడే ఫలితం ఉంటుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో సర్పంచులు ఎంపీటీసీలు, అధికారులు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వో ఆఫీస్ ఉద్దీన్, రత్నాకర్‌రావు, తిమ్మాపూర్ గ్రామ, కార్యదర్శి లావణ్య, ఎఫ్‌బీఓ కృష్ణారావు, వార్డు సభ్యులు చంద్రయ్య, రాజన్న, వెంకట్, శ్రీనివాస్, లక్ష్మీ పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హరిత దినోత్సవం సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ నర్సరీ, తెలంగాణ క్రీడా ప్రాంగణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, వైస్ చైర్మెన్ సాగర్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో 450 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్ : మండలంలోని బల్లలలో గల మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల(బాలుర-2)లో సోమవారం హరితహారం నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యకమంలో తహసీల్దార్ మునావర్ షరీఫ్, ప్రిన్సిపాల్ జబ్బార్, ఆర్ఎల్‌సీ శ్రీధర్, కోఆర్డినేటర్ రిజ్వాన్ అహ్మద్, సర్పంచ్ సంజీవ్, నాయకులు సిద్దిక్, కలీం పాల్గొన్నారు.

వేమనపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ హరిత దినోత్సవం పురస్కరించుకొని సోమవారం సర్పంచ్ కుబిడే మధుకర్ చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అల్లూరి లక్ష్మయ్య, ఎంపీఓ శ్రీపతి బాబురావు, ఎఫ్ఎస్ఓ రాజేష్ , ఒడ్డుగూడెం ఎఫ్ఎస్ఓ మీర్జాబేగ్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు సంధ్య, ఈసీ మధు, పంచాయతీ సెక్రటరీ సిరాజ్, రాజలింగు పాల్గొన్నారు.

మందమర్రి : హరిత దినోత్సవం కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో జడ్పీ సీఈఓ, ప్రత్యేక అధికారి కె నరేందర్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటింటా మొక్కలు నాటి ఊరంతా పచ్చదనాన్ని నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి, మేనేజర్ ఏ రాజేందర్, సానిటరి ఇన్స్‌పెక్టర్ వి శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

జైపూర్ : శ్రీరాంపూర్ ఏరియా పరిధి ఇందారం-1ఏ ఓపెన్‌కాస్ట్ గని ఆవరణలో పర్యావరణాన్ని పరిరక్షించడానికి పచ్చదనాన్ని పెంపొందించడానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఇందారం ఓసీ ఏరియాలో సింగరేణి అధికారులు, టీబీజీకేఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటిన ఆయన రానున్న రోజుల్లో మరిన్ని మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు. హరితోత్సవం సందర్భంగా ఓసీ ఏరియా పరిధిలో 500 మొక్కలు నాటినట్లు తెలిపిన ఆయన వీటిని 5వేలకు పెంచుతామని తెలిపారు. అదేవిధంగా ఓసీ ఓవర్ బర్డెన్‌పై మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం సంజీవరెడ్డితో పాటు టీబీజీకేఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు సురేందర్‌రెడ్డి, ఐకే ఓసీ, ఐకే-1ఏ గని మేనేజర్ శ్రీనివాస్, రవికుమార్, బ్రహ్మాజీరావు, శ్రీరాంపూర్ ఏరియా సీఎంఓ అధ్యక్షులు ఎండీ కాదిరి, శ్రీరాంపూర్ ఓసీ నుండి పురుషోత్తం రెడ్డి హనుమాన్ గౌడ్, ఇందారం ఓపన్‌కాస్ట్ గని పిట్ కార్యదర్శి రత్నాకర్‌రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన విద్యార్థులు

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. హరితోత్సవాన్ని పురస్కరించుకుని గురుకుల పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన హరితోత్సవంలో ఎంపీపీ గోదారి రమాదేవి లక్ష్మన్, జెడ్పీటీసీ మేడి సునిత తిరుపతి, స్థానిక సర్పంచ్ ఆసంపల్లి సువర్ణ రాయమల్లు, ఎంపీటీసీ రామటెంకి లింగస్వామితో పాటు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ సత్యనారాయణ, ఈజీఎస్ ఏపీఓ బాలయ్య పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : పోలీస్‌స్టేషన్‌లో హరిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మందమర్రి సీఐ మహేందర్‌రెడ్డి అధికారులు, పోలీస్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎస్ఐ బి.అశోక్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కాసిపేట : మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓరియంట్ కంపెనీ మైన్స్ ఆవరణలో ఓరియంట్ కంపెనీ యూనిట్ హెడ్ ఎంపీ జ్యోషి, మైన్స్ హెడ్ ఎన్వీ సహారేలు ఫారెస్ట్ అధికారులు, కంపెనీ అధికారులు, కార్మికులతో కలిసి మొక్కలను నాటారు.

చింతలమానేపల్లి : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో హరితోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సోమయ్య మాట్లాడుతూ మొక్కలు నాటడం పుణ్యకార్యమని, మొక్కలు నాటిన వారు రాబోయే తరానికి ఆక్సిజన్‌ను అందించి మేలు చేసిన వారవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి డుబ్బుల నానయ్య, తహసీల్దార్ ముస్కుర్ అలీ, ఎస్ఐ విజయ్, ఎంపిఓ సుధాకర్‌రెడ్డి, అటవీ శాఖ అధికారి ఇక్బాల్, ప్రధాన ఉపాధ్యాయులు దేవాజీ, నాయకులు మారుతి, కార్యదర్శి అసిఫ్ అలీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని తహసీల్దార్ సరిత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదిక, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ విజయ్‌కుమార్, ఎంపీడీఓ గంగాసింగ్, సర్పంచ్‌లు చంద్రమౌళి, కావ్యతో కలిసి హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజన్న, ఉప సర్పంచ్ రమేష్, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు భానుప్రకాష్, ఏఈఓ లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. హుడ్కిళి గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ పిప్రె ప్రభాకర్ మొక్కలు నాటారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో కౌటాల సీఐ సాదిక్‌పాషా, ఎస్ఐ దీకొండ రమేష్, తెలంగాణ గురుకుల బాలుర పాఠశాల ఆవరణలో హరితోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

దహెగాం : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో హరితహారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కల్వాడ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరామారావు, ఎంపీడీఓ రాజేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరితహారంలో చెట్లు నాటడం వల్ల భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం అందించిన వారమవుతామని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్‌గౌడ్, ఏపీఓ కల్పనతో పాటు ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచ్‌లు పాల్గొన్నారు.









కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని సోమవారం ఏఐటీయూసీ రాష్ట్ర సభ్యులు కుంటాల రాముల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కుంటాల రాములు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రభుత్వం పెంచిన వేతనాలను అమలు చేయాలని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు రమాబాయి, సుజాత, లక్ష్మి, చంద్రకళ, గంగామణి పాల్గొన్నారు.

ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అనిత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా ఉత్తమ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అవార్డుకు స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న డాక్టర్ జలగం అనిత ఎంపికైనట్టు రాష్ట్ర ఉన్నత విద్యా కమిషనర్ కార్యాలయం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 20న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకొనున్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఇతరులు ఆమెకు అభినందనలు తెలిపారు.

లక్ష ఆర్థిక సాయం గడువు పెంచాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కుల ధృవీకరణ, ఆదాయ ధృవపత్రాలు చాలామందికి అప్లై చేసిన అవి వారి చేతికి అందక కుల వృత్తులకు అందించే లక్ష రూపాయల ఆర్థిక సాయానికి దూరమవుతున్నారని, ఇంకో 15 రోజుల గడువు పెంచి బీసీ కులాల్లో ఉన్న పేదలందరికీ ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే ప్రభుత్వాన్ని సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే ఎంబీసీ కులాల్లో అసలు ఎన్ని కులాలు ఉన్నాయో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ కులాలు అంటేనే వెనుకబడిన కులాలని వారందరికీ లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించి చేయూత నివ్వాలని డిమాండ్ చేశారు.

12రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలి

నవతెలంగాణ-నిర్మల్

రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల లక్ష్మీ అన్నారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రవినగర్‌లో పౌరసరఫరాల జిల్లా కార్యాలయం ముందు ధర్నా చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజా పంపిణీ వ్యవస్థను నీరుగార్చే వైపుగా పాలకల విధానాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో ఇప్పటివరకు అర్హులైన లక్షలాది మంది లబ్ధిదారులు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న ఇంతవరకు కార్డులు ఇవ్వలేదని అన్నారు. పైగా గతంలో రేషన్ ద్వారా గోధుమలు, పంచదార పప్పు, నూనె ఇతర సరుకులు ఇచ్చేవారని, వాటిని ఇవ్వడం లేదని విమర్శించారు. పేదల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. నాణ్యమైన సన్న బియ్యం, ఉచితంగా అందించాలని, కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్‌లు సగం సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమతా, లక్ష్మీ, గంగామణి, రేష్మా, దేవావ్వ, జిల్లా ఆధ్యక్షులు బక్కన్న, ఎస్.గంగన్న, జమున, అరుణ, నర్సవ్వ భీమవ్వ, కవితా, పద్మా, జ్యోతి, సుమలత పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా సూర్యకిరణ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా ఆదిలాబాద్ పట్టణానికి చెందిన మేకల సూర్యకిరణ్ నియమితులయ్యారు. సోమవారం బీజేపీ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పార్టీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. నాపై నమ్మకంతో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా నియమించిన జిల్లా అధ్యక్షులు పాయల శంకర్, బీజెవైఎం రాష్ట్ర నాయకులు రాళ్లబండి మహేందర్, బీజెవైఎం జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందంకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి, దినేష్ మాటోలియా, రత్నాకర్ రెడ్డి, జ్యోతిరెడ్డి, సుభాష్ పాల్గొన్నారు.

లాలా రాధేశ్యామ్ సేవలు చిరస్మరణీయం

- బీజేపీ ఆధ్వర్యంలో రాధేశ్యామ్ వర్ధంతి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ మాజీ మున్సిపల్ చైర్మెన్ స్వర్గీయ లాలా రాధేశ్యామ్ 19వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లాలా రాధేశ్యామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లాలా రాధేశ్యామ్ చిత్రపటం వద్ద నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. రాధేశ్యామ్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. పేదల మనిషిగా లాలా రాధేశ్యామ్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు లాలా మున్నా, రాధేశ్యామ్ కుమారుడు లాలా అర్జున్‌లతో పాటు పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సొమ్మును వాడుకున్న బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజా సంక్షేమం కోసం కేంద్రం కేటాయించే ఎంపీ నిధులను, తన సొంత ఇంటి నిర్మాణానికి, కొడుకు పెళ్లికి వాడుకున్నానని స్వయానా ఎంపీ సోయం బాపురావు అంగీకరించినందున ఆయనపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పక్క పార్టీల ప్రజాప్రతినిధులపై ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్న కేంద్రం సొంత పార్టీ ఎంపీపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందని ప్రశ్నించారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి ఖర్చుచేయాలి. కానీ ఎంపీలు సొంతానికి వాడుకోవడానికి కాదని అన్నారు. ప్రజల డబ్బును ఈ విధంగా దుర్వినియోగం చేయడం క్షేమించరాని నేరమని అన్నారు. వెంటనే తగు విచారణ జరిపి, ఆయన మాటలనే పరిగణలోకి తీసుకోని చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

జాతీయ జెండా ఏర్పాటుకు భూమిపూజ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ విశ్రాంతి భవనం వద్ద నూట యాభై అడుగుల భారీ జాతీయ జెండాను ఏర్పాటు చేసేందుకు సోమవారం ఎమ్మెల్యే జోగు రామన్న భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఎన్టీటి డాటా ఆధ్వర్యంలో 150 అడుగుల భారీ జాతీయ జెండాను ఏర్పాటు చేయనున్నారు. రూ.28 లక్షలతో నిర్మించనున్న జెండా పనులను ప్రారంభించారు. అనంతరం పనులకు సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. సోషల్ రెస్పాన్స్ నిధులతో ఎన్టీటి డేటా కంపనీ సౌజన్యంతో భారీ జాతీయ జెండాను ఏర్పాటు చేయనున్నారని అన్నారు. మరో రెండు నెలల కాలంలోనే పనులు పూర్తి చేయనున్నారని అన్నారు. ఇందుకు సహకరిస్తున్న కంపనీ ప్రతినిధులకు అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, నాయకులు మెట్టు ప్రహ్లాద్, సాజిదోద్దీన్, జంగిలి ప్రశాంత్ పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బోథ్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశంలో సమైక్యత పెంపొందించడానికి లౌకికవాదాన్ని కాపాడ్డానికి రాజ్యాంగాన్ని కాపాడటానికి కృషి చేస్తున్నారని అన్నారు. దేశంలో విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా దేశాన్ని ఐక్యం చేయడానికి భారత్ జోడో యాత్ర నిర్వహించి, కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభావాన్ని తీసుకురానున్నారని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో మెజార్టీ స్థానాలు గెలుచుకోబోతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ పసుల చంటి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రఫుల్ రెడ్డి, మండల కన్వీనర్ కుర్మే మహేందర్, మైనారిటీ సెల్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ షేక్ నాజర్ అహ్మద్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, కిషన్ నాయకులు సెల్ బొడ్డు గంగారెడ్డి, శేఖర్, యువజన నాయకులు, గుడాల అనిష్, ఉమేష్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

- కలెక్టర్, ఎమ్మెల్యే జోగు రామన్న

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. సోమవారం ప్రాణవాయువును అందించే చెట్లను కాపాడుకోవడం మనందరి బాధ్యతని అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అటవీ, గ్రామీణాభివృద్ధి, నీటి పారుదల శాఖల ఆధ్వర్యంలో మావల హరితవనం, ఆదిలాబాద్ గ్రామీణ మండలం చందా(టి) గ్రామ శివారులో వేరు వేరుగా నిర్వహించిన హరిత దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగు రామన్నతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమాలలో భాగంగా కలెక్టర్, ఎమ్మెల్యే, జిల్లా అటవీ అధికారి, డీసీసీబీ చైర్మెన్, ప్రజా ప్రతినిధులు, అధికారులు మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా హరిత వనంలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా అటవీ అధికారి రాజశేఖర్ అటవీ శాఖ ప్రగతి నివేదికను వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తరువాత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకం తెలంగాణకు హరితహారం. అందులో భాగంగా సోమవారం దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని హరిత దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. భవిష్యత్తు తరాలకు నివాస యోగ్యమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. హరితహారంలో భాగంగా ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 4.639 కోట్ల మొక్కలను నాటి సంరక్షించడం జరుగుతుందని అన్నారు. అనంతరం చాంద(టి) గ్రామ శివారులో తెలంగాణ దశాబ్ది దినోత్సవ పార్క్‌ను కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. జాతీయ జలశక్తి అవార్డుల విభాగంలో మూడవ ఉత్తమ జిల్లా అవార్డును స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్యే, గ్రామస్తులు, అధికారులు కలెక్టర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి, ఎంపీపీ గంద్రత్ రమేష్, జెడ్పీటీసీ నల్లవనిత, డీఆర్డీఓ కిషన్, డీఎఫ్ఓ రాజశేఖర్, ప్రజాప్రతినిధులు కుమ్ర రాజు, రమణ, ఏవన్, జగదీష్, నారాయణ, అధికారులు ఎంపీడీఓ లక్ష్మీకాంత్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్:ప్రజలకు స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. సోమవారం హరిత హారం ద్వారా వేల సంఖ్యలో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నట్టు తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం కార్యక్రమంలో పాల్గొని, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణ సమతుల్యతలో మొక్కల ప్రాధాన్యతను వివరిస్తూ వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత హరితహారం వంటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పచ్చదనం పెంపుకు ప్రత్యేక చర్యలు తీసుకుందని అన్నారు. దాని ఫలితంగా పట్టణంలో దాదాపు మూడు నుంచి నాలుగు శాతం పచ్చదనం పెరిగిందని అన్నారు. మియావాకి విధానంలో దుర్గానగర్ అటవీ క్షేత్రంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటగా, ప్రస్తుతం దట్టమైన అడవిగా మారి స్వచ్ఛమైన ప్రాణవాయువును అందిస్తోందని తెలిపారు. పచ్చదనం పెంపు కోసం ప్రత్యేక దృష్టి సారించడంతో ఇటీవల గ్రీన్ సిటీ అవార్డును సైతం సాధించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ సంరక్షణకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మున్సిపల్ కమీషనర్ శైలజ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, కౌన్సిలర్లు పవన్ నాయక్, అశోక్ స్వామి పాల్గొన్నారు.

ఖానాపూర్ :కేసీఆర్ హయాంలోనే తెలంగాణ పచ్చదనంతో వర్ధిల్లుతుందని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నియోజకవర్గ కేంద్రంలో అర్బన్ పార్క్‌లో ఏర్పాటు చేసిన హరితోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరై ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ పార్క్‌లో సఫారిలో పార్క్ అందాలను వీక్షించారు. వణ్య ప్రాణులను చూసి ఆనందించారు. అనంతరం మొక్కలను నాటి నీటిని పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హరిత విప్లవంతో సీఎం కేసీఆర్ ప్రతి పల్లె పచ్చని తోరణల్లా తయారయ్యాయని అన్నారు. అడవులు సంరక్షణతో వన్య ప్రాణుల సంఖ్య పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ, ప్రజా ప్రతినిదులు, నాయకులు పాల్గొన్నారు.

తాంసి:కేసీఆర్‌తోనే పచ్చని హరిత తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. సోమవారం వడ్డాడి మత్తడి వాగు ప్రాజెక్టు ప్రాంతంలో దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం సందర్భంగా హరితహారం కార్యక్రమాన్ని జెడ్పీటీసీతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అందరి కృషి ఉందని అన్నారు. కేసీఆర్ సీఎం అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో హరిత హారం మొక్కులు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ రోజు ప్రాజెక్ట్ ప్రాంతంలో రెండు వేల ఐదు వందల వివిధ రకాల పూల మొక్కలు, పండ్ల మొక్కలను పెంచడానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంతాన్ని టూరిజంగా అభివృద్ధి చేయడానికి కృషి జరుగుతోందని అన్నారు. గతంలో ఉన్న నాయకులు అడవుల్లో ఉన్న చెట్లను అమ్ముకున్నారని అన్నారు. బీఆర్ఎస్‌ని కదిలించడం ఎవరి తరం కాదని ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ ఏపీడీ రవీందర్, ఎంపీడీఓ భూమయ్య, జెడ్పీటీసీ రాజు, ఎంపీపీ మంజుల శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ అశోక్, ప్రాజెక్ట్ డీఈ శ్రీనివాస్‌రావ్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ అరుణ్ కుమార్, నాయకులు వెంకన్న, దనుంజయ్, మహేందర్, ఫైమిర్ అటవీ శాఖ అధికారులు ఉన్నారు.

పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలివ్వాలి

నవతెలంగాణ-ఖానాపూర్

కొత్త తర్లపాడు గ్రామంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు భూమి పట్టాలు ఇవ్వాలని కోరుతూ ప్రజాసంఘాల నాయకులు సోమవారం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు అందజేయాలని అన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. కొత్త తర్లపాడు గ్రామపంచాయతీలో 2007 సంవత్సరం నుండి 20 గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని సర్వే నెంబరు ఒకటిలోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని కరెంటు మంచినీటి సౌకర్యం కల్పించుకొని నివసిస్తున్నారని అన్నారు. వారికి పక్కా ఇల్లు వచ్చేలా చేయాలని అన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దుర్గ నూతన కుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ , రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగేల్లి నర్సన్న, లక్ష్మీనారాయణ వర్మ పట్టణ కన్వీనర్, తర్లపాడు గ్రామ అధ్యక్షురాలు లక్ష్మి, పాలకుర్తి లక్ష్మి, శిరీష కోశాధికారి, లత, పద్మ, లింగవ్వ పాల్గొన్నారు.



భారత రాజ్యాంగం చదవాలి : ఎంపీ సోయం



నవతెలంగాణ-తలమడుగు

ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని చదువాలని ఎంపీ సోయం బాపురావు అన్నారు. సోమవారం మండలంలోని రుయ్యాడి గ్రామంలో ఎంపీ, ఎమ్మెల్యే, నిధులతో నిర్మించిన రైతు వేదిక, అంబేద్కర్ సంఘ భవనం, పద్మశాలి సంఘ భవనం, రెడ్డి సంక్షేమ సంఘ భవనం, ప్రాథమిక పాఠశాల కొత్తగా నిర్మించిన భవనాలను ఎంపీ సోయం బాపురావు ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ఎంపీ సోయం బాపురావు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని అన్నారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లాలో మెడికల్ కాలేజ్ నిర్మిస్తున్నామని అన్నారు. ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ వరకు కొత్త రైల్వే నిర్మాణానికి సర్వేలు నిర్వహించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించడం జరిగిందని అన్నారు. రైల్వే బ్రిడ్జి నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వాటి కూడా మంజూరు చేయాలన్నారు. అన్ని గ్రామాలు అభివృద్ధి పరచాలంటే మరో జన్మ ఎత్తిన కూడా అభివృద్ధి సాధ్యం కాదన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అబద్దాలు చెప్తారనే ఉద్దేశంతో వారి వెంట వెళ్లనని ఈరోజు మాత్రం చాలా సంతోషంగా ఉందని అన్నారు. లైబ్రరీ కోసం ఎంపీ నిధుల నుంచి ఆర్థిక సాయం అందిస్తానని అన్నారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని కులమతాలకు సరైన న్యాయం చేస్తున్నారని అన్నారు. రుయ్యాడి గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సాధ్యమైనంతవరకు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్రమంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, సర్పంచ్‌లు పోతారెడ్డి, రాంబాయి, కిష్టన్న, రమేష్‌రెడ్డి, మహేందర్ యాదవ్, రైతుబంధు నాయకుడు జీవన్‌రెడ్డి, మండల కన్వీనర్ తోట వెంకటేష్, అధికార ప్రతినిధి కిరణ్, రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు నారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, పద్మశాలి సంఘ నాయకులు ఆశమ్మ, గాజుల భీమన్న, వెంకన్న, హనుమాండ్లు, మాల సంక్షేమ సంఘం నాయకులు అల్లూరి భూమన్న, మేకల మల్లన్న, వివిధ పార్టీల నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్, వెంకట యాదవ్, రవికాంత్ యాదవ్ పాల్గొన్నారు.

ఐదంచెల ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన

నవతెలంగాణ-కడెం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్మల్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఐదంచెల ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. రైతులు సేంద్రియ వ్యవసాయం పట్ల దృష్టి సారించాలని సూచించారు.

సేంద్రియ వ్యవసాయం సాగుదారులకు వ్యవసాయ అధికారులు నిరంతరం సలహాలు సూచనలు అందిస్తారని అన్నారు. ఆవు మూత్రం పేడతో ప్రకృతి సాహజసిద్ధమైన ఎరువులను తయారు చేసుకోవడం పట్ల వాటి ఉపయోగాల పట్ల ప్రకృతి వ్యవసాయ నిపుణులు శరత్, వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ వరుణ్‌రెడ్డి, డీఆర్డీఓ విజయలక్ష్మి పట్టు పరిశ్రమ పరిసరాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నచ్చన్‌ఎల్లాపూర్ సర్పంచ్ బొడ్డు గంగన్న, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఏపీడి గోవింద్ రావ్, ఆత్మ చైర్మెన్ కానూరి సతీష్, తహసీల్దార్ చిన్నయ్య, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఏఓ సంధ్యారాణి, ఎంపీఓ ఉపేందర్, మండల పంచాయతీ కార్యదర్శులు ఈజీఎస్, వ్యవసాయ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు సీపీఆర్‌పై అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎవరైనా గుండె పోటుతో కుప్పకూలినప్పుడు తక్షణమే సమీపంలోని వారు స్పందించి సీపీఆర్ చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వొచ్చని సీపీఆర్ జిల్లా శిక్షణ అధికారి డాక్టర్ మనోహర్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని డీఎంహెచ్ఓ కార్యాలయ సమావేశ మందిరంలో జైనథ్, బేల, భీంపూర్ సెక్టార్ల అంగన్‌డీ టీచర్లకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ పాల్గొన్నారు.

అదుపు తప్పి ఆటోను ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

నవతెలంగాణ-కడెం

ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఆటోను ఢీకొట్టిన ప్రమాదంలో నలుగురికి గాయాలైన సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని పెద్దూర్ క్రాస్ రోడ్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పింది. ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం అటుగా ప్రయాణికులతో వెళుతున్న ఆటోకు ఢీకొట్టింది. ఈ ఘటనలో మొత్తం ఇద్దరికీ తీవ్రగాయాలు కాగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే ఘటనా స్థలాన్ని కడెం ఎస్సై కొసన రాజు పరిశీలించి, క్షతగాత్రులను నిర్మల్ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై రాజు తెలిపారు. క్షతగాత్రులు నలుగురు ఉట్నూర్ మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన వారుగా స్థానికులు గుర్తించారు.

ఉత్తమ అధ్యాపకులు వీరే..

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఉత్తమ అధ్యాపక అవార్డులను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల నుండి నలుగురు అధ్యాపకులు ఎంపికయ్యారు. అందులో టి.ప్రతాప్ సింగ్ హిందీ, డా.శ్రీనివాస్ ఇంగ్లీషు, జె.తిరుపతి ఫిజిక్స్, డా.ఎం నర్సింగ్‌రావు, జ్యూలాజి డిపార్ట్‌మెంట్ నుండి ఎంపికయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ రాహుల్ రాజ్ చేతులమీదుగా అవార్డు అందుకోనున్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మిత్రులు వీరికి అభినందనలు తెలిపారు.

పశు మిత్రలకు వేతనం నిర్ణయించాలి

నవతెలంగాణ-ఖానాపూర్

పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న పశు మిత్రలకు ప్రభుత్వం వేతనాలు నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. సోమవారం ఖానాపూర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఖానాపూర్ నియోజకవర్గం సీఐటీయూ డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ పరిధిలో పనిచేస్తున్న పశుమిత్ర పేరుతో జంతువులకు ఆరోగ్యపరమైన సేవలు చేయిస్తూ, ఎలాంటి పారితోషకం ఇవ్వడం లేదని అన్నారు. ఈ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా 2వేల 500 మంది పశుమిత్రులు గత 8 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నారని అన్నారు. ఎక్కువ మంది మహిళలే ఇందులో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. వీరికి ఐకేపీ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పారితోషికాలు నిర్ణయించకుండా పశువైద్య శాఖలో పశుమిత్రలుగా నియమించారని అన్నారు. వీరికి తన ఊరుతో పాటు సబ్ సెంటర్ పరిధిలోని రైతులకు సంబంధించిన జంతువుల ఆరోగ్య సమస్యలను రాత్రనక పగలనక ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళ్లి ఆవులు, బర్రెలు, మేకలు, గొర్రెలు, కోళ్లు, కుక్కలు జంతువులకు వైద్యపరమైన కృత్రిమ గర్భధారణ, వాక్సిన్, టీకాలు వేయటం, నట్టల మందు వేయటం, శస్త్ర చికిత్సలు, గాలి కుంటువ్యాధి, నీలి నలికా వ్యాధి, పొచ్చమ్మ వ్యాధి, దొబ్బ వ్యాధి తదితర సేవలు అందిస్తున్నారనీ అన్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పారితోషకం లేకుండా పశుమిత్రులతో వెట్టి చాకిరి చేయించుకోవడం అన్యాయమని అన్నారు. వీరు ఆశ వర్కర్స్ వలె ప్రభుత్వమే బాధ్యత తీసుకొని వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో పశుమిత్రులు పోరాట మార్గం ద్వారా హక్కులు సాధించుకుంటామని అన్నారు. జూన్ 20న ఎమ్మెల్యేలకు వినతిపత్రం, జూన్ 22 రక్షణ శాఖ జెడీకి వినతిపత్రం, జూన్ 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఒకరోజు నిరవధిక దీక్షలు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షురాలు లావణ్య, డివిజన్ కార్యదర్శి విజిత, ఉపాధ్యక్షులు సుమలత, ప్రగతి, రజిత పాల్గొన్నారు.

వికలాంగుల కాలనీ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసనలు కొనసాగుతున్నాయి. తమ సమస్యలపై అధికారులు ప్రజాప్రతినిధులకు పట్టించుకోకపోవడంతో సోమవారం నుంచి రిలే దీక్షలు ప్రారంభిస్తున్నట్టు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు ఇమ్రాన్ పేర్కొన్నారు. పట్టణంలో విజ్ఞా వికలాంగుల కాలనీ ఏర్పాటు చేయని పక్షంలో సీఎం కేసీఆర్ ఆమరణ దీక్షలు చేసి ఏ విధంగా తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నారో అదేవిధంగా తాము సైతం ఆమరణ దీక్షలు చేపట్టి వికలాంగుల కాలనీ సాధించుకుంటామని స్పష్టం చేశారు. కాగా సోమవారంతో వారి దీక్ష 135 రోజుకు చేరుకుంది.

సీపీఐ మండల సమావేశాలు విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బోథ్

సీపీఐ బోథ్ మండల సమావేశాన్ని విజయవంతం చేయాలని సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి గోదావరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక బీడీ కార్మిక సంఘం భవనంలోని ఆమె మాట్లాడుతూ జూన్ 21న మండల కేంద్రంలోని భహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మండల కేంద్రంలో నెలకొన్న పలు సమస్యలపై పలు తీర్మానాలు చేయబడతాయని అన్నారు. సమావేశాన్ని కార్యకర్తలు సానుభూతిపరులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు గోదావరి, గోవర్ధన్, దాస్, నరేష్, భోజన్న, సుమేర్, జాదవ్ చందర్ పాల్గొన్నారు.

అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్

నవతెలంగాణ-బోథ్

అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్ కింద చెక్కులు అందజేయడం జరుగుతుందని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని కేశవగూడ గ్రామానికి చెందిన కోవా భీంరావుకు రూ.38వేలు, చిన్నయ్య రూ.28 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీపీ తుల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ అందజేసి, ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ ప్రశాంత్, నాయకులు శంకర్, విజయ్, చంద్రమోహన్, మైపాల్, ప్రశాంత్ సర్పంచ్‌లు, ఎంపీటీసీ పాల్గొన్నారు.